ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 10.09.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ ప్రభుత్వం 1.3 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారుల కోసం కోటి రూపాయల బీమా అందించే జీరో-ప్రీమియం ఇన్సూరెన్స్ పథకాన్ని ఈరోజు ప్రారంభించింది.

2. సికింద్రాబాద్ ఘట్‌కేసర్-కాజీపేట రైల్వే లైన్ మల్టీ-ట్రాకింగ్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై రాజ్యసభ ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు.

3. ప్రభుత్వ ఏజెన్సీలు అభివృద్ధి చేసిన చెరువుల్లో గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని నిషేధించినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను హైడ్రా కమిషనర్ ఎన్.వి. రంగనాథ్ ఖండించారు.

4. ఈరోజు నుండి రాగల 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ శాఖ హెచ్చరించింది.

**SHIV PRATAP:**

దేశ వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం ( RTI) అమలులో ఏకరూపత ఉండాలని తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా స్పష్టం చేశారు. ఈరోజు హైదరాబాద్‌లోని ASCI లో జరిగిన జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో తెలంగాణ సమాచార కమిషన్ అధికారిక న్యూస్‌లెటర్‌ను

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ... పెండింగ్ దరఖాస్తులను తగ్గించడానికి సెక్షన్ 4 కింద స్వచ్ఛంద సమాచార వెల్లడిని బలోపేతం చేయాలని,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ రికార్డ్ మేనేజ్‌మెంట్ వంటి ప్రజానుకూల సాంకేతికతలను ఉపయోగించాలని చెప్పారు. గ్రామీణ, వెనుకబడిన, నిరుపేద వర్గాలకు సులభంగా సమాచారం అందేలా చూడాలని కోరారు.

**DESK**

**BHATTI:**

దేశంలోనే తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనుదారులు, కాంట్రాక్టు సిబ్బందికి ప్రయోజనం చేకూర్చే జీరో ప్రీమియం ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శాసనసభలో మంత్రి మాట్లాడుతూ... 16 బ్యాంకులతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా 12.91 మిలియన్ల మందికి లబ్ది చేకూరుతోందన్నారు . ఈ పాలసీ కింద ప్రమాదవశాత్తు మరణిస్తే కోటి రూపాయలు , విమాన ప్రమాదాల్లో మరణిస్తే రెండు కోట్లు, సాధారణ మరణానికి పది లక్షల రూపాయలు వరకు పరిహారం అందుతుందని పేర్కొన్నారు. దీనివల్ల, ఉద్యోగులకు ఆర్థిక, వైద్య భద్రతను కల్పిస్తున్నట్లు వివరించారు.

**DESK**

**DR K LAXMAN:**

సికింద్రాబాద్ ఘట్‌కేసర్-కాజీపేట రైల్వే లైన్ మల్టీ-ట్రాకింగ్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై రాజ్యసభ ఎంపీ , రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. 2 వేల 419 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 110 కిలో మీటర్ల ఈ కారిడార్ , తెలంగాణ రవాణా వ్యవస్థకు ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.

**DESK**

**DAMODAR:**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్ధారణ పరికరాలు , అత్యవసర వైద్య మౌలిక వసతులను భారీగా విస్తరిస్తున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ... ప్రభుత్వ ఆసుపత్రుల్లో 9 అత్యాధునిక 3-టెస్లా ఎంఆర్ఐ మిషన్లు , 8 సీటీ స్కేనర్లు , మరో 485 వెంటిలేటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు

తెలిపారు. ఈ పరికరాల నిర్వహణ కోసం 'ఈ-ఉపకరణ్' ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు , బయోమెడికల్ ఇంజనీర్లతో ప్రత్యేక పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

**DESK**

**ELECTRIC PROJECT**

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేందుకు నాగార్జున సాగర్, శ్రీశైలం సహా ప్రధాన జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు అవకాశాలను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భారీ ఉపకరణాల వ్యయం, కఠినమైన కేంద్ర నిబంధనలు ప్రధాన సవాళ్లుగా చెప్తూ ,ఏటా చెల్లిస్తున్న 19 వేల కోట్ల విద్యుత్ సబ్సిడీ భారాన్ని తగ్గించుకోవడానికి పునరుత్పాదక ఇంధనం ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

**DESK**

**KOMATI REDDY:**

వరంగల్ జాతీయ రహదారికి కీలకమైన ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్ పనులు కాంట్రాక్టర్ దివాళా తీయడం వల్ల ఆలస్యమయ్యాయని , భూపాలపల్లిలో 270 కోట్లకు పైగా విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయని రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానమిచ్చారు. శాసనమండలిలో అడిగిన ప్రశ్నలకు మంత్రి మాట్లాడుతూ ... వచ్చే ఏడాది జున్ నాటికి ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

**DESK**

**DAMODARA**

రాష్ట్ర ఉద్యోగులు , పింఛనుదారులకు లబ్ది చేకూరేలా నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.... ఈ పథకం ద్వారా

17 లక్షల మందికి పైగా లబ్ధిదారులు ప్రయోజనం పొందుతారని తెలిపారు.  1 వెయ్యి 56 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్‌తో, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారు.

**DESK**

**GADDAM VAMSI:**

విద్యార్థులు తమ అభిరుచులను  గుర్తించి, పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ  ,   పిలుపునిచ్చారు.  నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన   'యూత్ పార్లమెంట్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ... ప్రజాస్వామ్య ప్రక్రియలపై విద్యార్థులకున్న అవగాహన ,  కళలు-సాంకేతికత రంగాల్లో వారి సృజనాత్మకతను ఆయన అభినందించారు.

**DESK**

**KAPRA LAKE**

ప్రభుత్వ ఏజెన్సీలు అభివృద్ధి చేసిన చెరువుల్లో గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని నిషేధించినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను హైడ్రా  కమిషనర్ ఎన్.వి. రంగనాథ్  కొట్టి పారేశారు.  జీవవైవిధ్య సంరక్షణ పనుల కారణంగా కాప్రా చెరువుపై మాత్రమే ఈ ఆంక్షలు వర్తిస్తాయని స్పష్టం చేసారు.     మిగిలిన అన్ని చెరువుల్లో నిమజ్జనాలు యథావిధిగా సాగుతాయని పేర్కొన్నారు.

డెస్క్

**WATER LOGGING**

తెలంగాణ రాష్ట్రానికి ఈరోజు నుండి రాగల 3 రోజుల వాతావరణ హెచ్చరికను భారత వాతావరణ శాఖ జారీ చేసింది. హైదరాబాద్   ,  మేడ్చల్-మల్కాజిగిరి సహా పలు జిల్లాల్లో గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు   ,  ఉరుములతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే 48 గంటల్లో ఉత్తర , తూర్పు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. రోడ్లపై నీరు నిలవడం  ,  ట్రాఫిక్ అంతరాయాలు, చెట్లు కూలిపోయే ప్రమాదం ఉందని మున్సిపల్ , విపత్తు నిర్వహణ బృందాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

డెస్క్

**DUDDILLA**

ట్రాన్స్ జెండర్లకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు శాసనసభలో మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడుతున్నట్టు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు , మున్సిపాలిటీల్లో ట్రాన్స్ జెండర్లను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించేందుకు వీలు కలుగుతుంది.

డెస్క్

**SEETHAKKA**

విద్యుత్ పంపింగ్ అడ్డంకులకు కేంద్ర పర్యావరణ అనుమతుల ఆలస్యమే కారణమని , కానీ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరా అందిస్తామని పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు పెంటల్లో మంచినీటి సరఫరా పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. నివాసితులకు అంతరాయం లేకుండా తాగునీరు అందేలా సమగ్ర పరిశీలన జరిపి నివేదిక అందించాలని సీతక్క అధికారులను ఆదేశించారు.

డెస్క్

**THUMMALA**

ఖరీఫ్, రబీ సీజన్లలో రాష్ట్రంలో కూరగాయల సాగును రెండు లక్షల ఎకరాలకు విస్తరించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభలో ప్రకటించారు. కొహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మార్కెట్ ఏర్పాటుకు , అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో నాణ్యతా ప్రమాణాల పర్యవేక్షణకు , ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.

డెస్క్

**KUNAMNENI SAMBASIV RAO:**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , ఇతర నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరంకుశ భూస్వాములు , స్థానిక

రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటాన్ని సాంబశివరావు కొనియాడారు. చారిత్రాత్మక విమోచన పోరాటంలో విప్లవకారులకు ఆశ్రయమిచ్చి , ఆయుధం చేపట్టిన ఆమె ధైర్యం మరువలేనిదని కొనియాడారు.

**DESK**

**COLLECTOR B. VENKATESHWARLU:**

వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా , సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ , రసాయన రంగులు పర్యావరణానికి హాని కలిగిస్తాయని హెచ్చరించారు. మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

**PTC-NRML**

**COLLECTOR ANKIT:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం , సీతాయిగూడెం గ్రామంలో 1 వెయ్యి 8 వందల 23 ఎకరాల్లో జరుగుతున్న ల్యాండ్ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. సర్వే నిర్ధారణ పనులను వేగవంతం చేయాలని , రెవెన్యూ రికార్డులను క్షేత్రస్థాయి సరిహద్దులతో సరిచూసుకోవాలని , వ్యత్యాసాలను పరిష్కరించి , అర్హులైన ఏ ఒక్క గిరిజన భూయజమాని నష్టపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**PTC-BKGM**

**NIJAMABAD COLLECTOR**

వినాయక్‌నగర్‌లోని ఈవీఎం వేర్‌హౌస్లో నిర్వహించిన నెలవారీ తనిఖీలో నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి పాల్గొన్నారు. గుర్తించబడిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాము సీలు తొలగించి , ఓటింగ్ యంత్రాలను నిశితంగా పరిశీలించారు. సీసీటీవీ నిఘాను కొనసాగించాలని , పరికరాలన్నింటినీ సురక్షితంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

పిటిసి, నిజామాబాద్

**NARASIMHA RAO**

సూర్యాపేట జిల్లాను సంపూర్ణ మత్తు రహిత జిల్లాగా మార్చేందుకు , నషా ముక్త్ భారత్ అభియాన్' ఉపయోగపడుతుందని సూర్యాపేట జిల్లా సంక్షేమాధికారి నరసింహారావు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి విద్యార్థులు , యువతను లక్ష్యంగా చేసుకుని సమన్వయ యత్నాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

పిటిసి, నల్గొండ

**VIGILANCE**

జిల్లా స్థాయి పర్యవేక్షణ , పర్యవేక్షక కమిటీలోని ఐదు నాన్-అఫీషియల్ సభ్యుల పదవుల కోసం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్ కోరారు. అట్రాసిటీ కేసులను సమీక్షించడానికి , బాధితుల పునరావాసాన్ని పర్యవేక్షించడానికి ఉద్దేశించిన ఈ పదవులకు , అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 18 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

**PTC-JGN**



**<u>DR K LAXMAN</u>**: Rajya Sabha MP and Railway Standing Committee member Dr. K. Laxman welcomed the Union Cabinet's decision to approve the multi-tracking of the 110-km Secunderabad (Ghatkesar)–Kazipet railway line at an estimated cost of ₹2,419 crore. He declared the corridor a vital lifeline for Telangana's transit system. He noted that the initiative will ease operational congestion on the route, accelerate freight movement, lower logistics costs, create local employment opportunities, and enhance rail access to key commercial and cultural sites, including the Yadadri Temple.

DESK

**<u>SHIV PRATAP:</u>**Inaugurating a national conference at ASCI Hyderabad on Thursday, Telangana Governor Shiv Pratap Shukla advocated for nationwide uniformity in implementing the Right to Information Act. He emphasized strengthening Section 4 proactive disclosures and leveraging citizen-centric technology like Artificial

Intelligence and digital record management to enhance transparency, cut down application backlogs, and ensure seamless information access for rural, vulnerable, and marginalized populations. On the occasion, the Governor also released the Telangana Information Commission's official newsletter.

DESK

**GADDAM VAMSI:** Attending the Youth Parliament at Delhi Public School, Nacharam, as chief guest, Peddapalli MP Gaddam Vamsi Krishna urged students to discover their passions, select inspiring role models, and pursue their goals with determination. Commending their grasp of democratic procedures and creative talents across arts and technology, he praised the institution's supportive environment for nurturing future leaders.

DESK

**KUNAMNENI SAMBASIV RAO**:On the 41st death anniversary of Telangana Armed Struggle heroine Chityala Ailamma, CPI State Secretary MLA Kunamneni Sambasiva Rao and other leaders paid tributes at the state party office. Sambasiva Rao commended Ailamma's courageous fight against oppressive landlords and local tyrants, highlighting her vital role in sheltering revolutionaries and taking up arms for the historic liberation struggle.

DESK

**DAMODAR:** Replying in the Legislative Council, Health Minister Damodar Raja Narasimha announced the implementation of the New Employee Health Scheme, effective July 17, 2026, benefiting over 17 lakh state employees and pensioners. Financed through equal 1.5% basic pay contributions from beneficiaries and the government, this ₹1,056-crore annual initiative provides inpatient care across 921 empanelled hospitals alongside 37 wellness centers.

DESK

**DAMODAR:**Replying in the Legislative Council, Health Minister Damodar Raja Narasimha announced a major expansion of diagnostic and critical care infrastructure in government hospitals. The government is installing nine advanced 3-Tesla MRI machines, eight CT scanners, and 485 additional ventilators across public facilities. To maintain these assets, the state implemented the 'e-Upakaran' tracking system, established a dedicated monitoring unit with biomedical engineers, and recruited over 1,500 qualified technicians to ensure continuous, high-quality medical services.

DESK

**BHATTI:** Announcing a historic first in India, Deputy Chief Minister Bhatti Vikramarka informed the Assembly that Telangana has launched a zero-premium insurance scheme benefiting 12.91 million government employees, pensioners, and contract staff through partnerships with 16 banks. The policy provides up to ₹1 crore for accidental death, ₹2 crore for air crashes, and ₹10 lakh for natural death. Coupled with ₹240 crore allocated for cashless health cards offering CGHS packages, the state ensures comprehensive financial and medical security.

DESK

**KOMATI REDDY**:Replying to queries in the Legislative Council regarding infrastructure projects and the delayed Uppal–Narapalli elevated corridor, Roads and Buildings Minister Komatireddy Venkat Reddy stated that works worth over ₹270 crore are progressing in Bhupalpally. He noted that the long-pending Uppal–Narapalli flyover, vital for Warangal highway connectivity, faced delays due to contractor insolvency but is now moving rapidly under Gayatri Constructions with regular payments, targeting full completion by next June.

DESK

**COLLECTOR ANURAG JAYANTI:**Yadadri Bhuvanagiri District Collector Anurag Jayanti paid floral tributes to Chityala Ailamma on her death anniversary alongside Additional Collectors Bhaskara Rao and Venkareddy. He praised her legendary fight for land, sustenance, and freedom from forced labor as an enduring inspiration for all.

PTC-YADADRI BHUVANAGIRI

**GOPAL RAO:**Marking World Suicide Prevention Day, Mulugu District Medical and Health Officer Dr. Gopal Rao led a awareness rally with doctors, nurses, and ASHA

workers. He emphasized addressing personal, financial, and mental health issues to effectively prevent suicides across society.

PTC-MULUGU



**COLLECTOR B. VENKATESHWARLU:**Distributing eco-friendly Ganesh idols to officials, Nirmal Additional Collector B. Venkateshwarlu urged everyone to protect the environment by opting for clay idols. He cautioned that plaster of paris and synthetic dyes cause severe ecological harm and advocated for sustainable, traditional festival celebrations.

PTC-NIRMAL

**COLLECTOR ANKIT:**Bhadradri Kothagudem District Collector Ankit inspected the ongoing land re-survey covering 1,823 acres in Seethaigudem village, Chandrugonda. He directed officials to speed up accuracy checks, cross-verify records with field boundaries, resolve discrepancies, and ensure no eligible tribal landowner is omitted from the records.

PTC-BHADRADRI KOTHAGUDEM

**VIGILANCE:** Jangaon District Scheduled Castes Development Officer Vikram invited applications from SCs and STs for five non-official member positions on the District Level Vigilance and Monitoring Committee. Eligible candidates must submit applications by September 18 at 5 PM to review atrocity cases and oversee victim rehabilitation.

PTC-JANGAON

**POWER PROJECT:**Addressing the Assembly, Deputy Chief Minister Bhatti Vikramarka announced that Telangana is actively exploring floating solar power projects across major reservoirs, including Nagarjuna Sagar and Srisailam, to meet surging electricity demand. Highlighting high equipment costs and strict central norms as key challenges, he stressed the importance of renewable energy to offset annual power subsidies of ₹19,000 crore. He also outlined plans for pilot

solarization across 80 tribal villages and the 'Indira Saura Giri Jala Vikasam' scheme.

DESK

**WATERLOGGING:**

The India Meteorological Department issued a 3-day weather warning for Telangana starting September 10, 2026. Light to moderate rain with thunderstorms and gusty winds reaching 30–40 km/h are expected across several districts, including Hyderabad and Medchal-Malkajgiri. Heavy rainfall is alerted for northern and eastern districts on Day 2. Authorities warn of water logging, slippery roads, traffic disruptions, and fallen trees, urging municipal and disaster management teams to take precautions.

DESK

**KAPRA LAKE**:

HYDRAA Commissioner AV Ranganath dismissed social media rumors claiming Ganesh immersion is prohibited in agency-developed lakes. Clarifying that restrictions apply strictly to Kapra Lake due to biodiversity conservation work, he assured that immersions will proceed normally in all other lakes, with special baby ponds arranged to safeguard primary water bodies. DESK



**DUDDILLA SRIDHAR BABU:**Legislative Affairs Minister Duddilla Sridhar Babu introduced the Municipalities Act Amendment Bill in the Telangana Assembly to ensure political representation for transgenders. Designed to empower marginalized communities, this reform enables the appointment of transgender individuals as co-option members in municipal corporations and municipalities statewide. This historic move gives the transgender community a direct voice in local governance decisions, establishing Telangana as a pioneer in inclusive urban administration.

DESK

**COLLECTOR BHAVESH MISHRA:**Nizamabad Collector Bhavesh Mishra prioritized EVM security during a monthly inspection of the Vinayakanagar EVM warehouse alongside Additional Collector Bhujanga Rao. Unsealing the warehouse in the

presence of recognized political party representatives, he thoroughly checked the voting units, ordering officials to maintain continuous CCTV surveillance and safeguard all equipment.

PTC-NIZAMABAD

**NARASIMHA RAO:**Suryapet District Welfare Officer Narasimha Rao chaired an inter-departmental meeting at the district collectorate to turn Suryapet into a completely drug-free district under the Nasha Mukt Bharat Abhiyaan. Ahead of NMBA's sixth anniversary, he called for coordinated efforts and awareness campaigns targeting students and youth to prevent substance abuse.

PTC-NALGONDA

**SEETHAKKA:**Panchayat Raj and Rural Development Minister Seethakka reviewed drinking water supply across Chenchu habitations in the Nallamala forest region. While officials cited central environmental permit delays for power as pumping hurdles, they assured alternative supply. Seethakka ordered comprehensive field inspections and a detailed report to ensure uninterrupted water access for residents.

DESK

**THUMMALA:**Agriculture Minister Tummala Nageswara Rao announced in the Assembly that Telangana plans to expand vegetable cultivation to two lakh acres across the Kharif and Rabi seasons, backed by over ₹125 crore in subsidies. He also highlighted state plans for an international-standard market at Koheda and strict quality monitoring for agricultural polytechnic colleges.

DESK

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 10th SEP, 2026**

**MSV:JP (Released at 15.40) PAGE NO: 05**

Telangana Governor Shiv Pratap Shukla advocates for nationwide uniformity in implementing the Right to Information Act during a national conference at ASCI Hyderabad.

Telangana launches India's first zero-premium insurance scheme providing up to ₹1 crore in accidental death coverage for nearly 13 million public sector employees and pensioners.

Rajya Sabha MP and Railway Standing Committee member Dr. K. Laxman welcomed the Union Cabinet's approval of the multi-tracking of the 110-kJilometer Secunderabad–Kazipet railway line at an estimated cost of ₹2,419 crore.

HYDRAA Commissioner AV Ranganath dismisses rumors of a complete ban on Ganesh idol immersions in agency-developed lakes, clarifying that restrictions apply solely to Kapra Lake.

Meteorological Department issues a three-day weather alert for Telangana warning of thunderstorms, heavy raiJnfall, and gusty winds across multiple districts.

**ORDERS:-**

**SHIV PRATAP-BATTI-K LAXMAN- DAMODAR-BATTI/POWER PROJECT-KOMATI REDDY-DAMODAR-GADDAM VAMSI-**

**BREAK**

**KAPRA LAKE-WSTER LOGGING-DUDDILA SARIDHAR-SEETHAKKA-THUMMALA-AILAMMA/COLLECTOR ANURAG-COLLETOR B.VENKATESWARLU-COLLECTOR ANKIT-VIGILANCE-COLLECTOR BHAVESH-NARASIMHA RAO-WORLD SUICIDE DAY GOPAL RAO**